Paper SAKSHI Dated - 13.1.2015


# సాక్షి 24|7

తమిళనాడు

మంగళవారం 13-1-2015


## భారత్, న్యూజిలాండ్ వ్యాపారాభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న వెన్సిలాస్ ఆంటోని

టీ.నగర్: భారత్, న్యూజిలాండ్ దేశాల మధ్య వ్యాపారాభివృద్ధికి విశేష కృషి జరుగుతున్నట్లు స్థానిక లయోలా కళాశాల రెక్టార్ రెవ- ఫాదర్ ఫ్రాన్సిస్ జయపతి తెలిపారు. లయోలా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (లిబా) చెన్నైలో బిజినెస్ సమ్మిట్ - 2015ను సోమవారం ఏర్పాటు చేసింది. ఇండియా, న్యూజిలాండ్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఒక హోటల్లో ఈ సదస్సు ఏర్పాటైంది. ఇందులో దేశ, విదేశీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు. భారత దేశంలో ప్రముఖ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో లిబా ఒకటిగా పేరొందింది. అనేక మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తోంది. ప్రస్తుతం సదస్సులో విదేశాలతో స్నేహ సంబంధాలు అనే అంశంపై ప్రతినిధులు తమ అనుభవాలను వెల్లడించారు. ముందుగా లిబా డైరెక్టర్ ప్రొఫెసర్ మరియా సలేల్ స్వాగతోపన్యాసం చేశారు. రెవ. ఫాదర్ ఏఎం ఫ్రాన్సిస్ జయపతి ప్రసంగిస్తూ ఇండియా న్యూజిలాండ్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ (ఐఎన్‌జడ్ఎఫ్ఏ) 2014లో ఏర్పాటైందని, దీని ద్వారా ఉభయదేశాల మధ్య వాణిజ్యం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, సంస్కృతి, పెట్టుబడుల్లో పరస్పర ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఐఎన్‌జడ్ఎఫ్ఏ ఫౌండర్, చైర్మన్ వెన్సెస్‌లాస్ ఆంటోని, కామన్ వెల్త్ ఫౌండేషన్ చైర్మన్ సర్‌ఆనంద్ సత్యానంద్, భారత న్యూజిలాండ్ హై కమిషనర్ గ్రహం మోర్టన్ ప్రసంగించారు. ఈ సదస్సు ఆర్థికాభివృద్ధి, అంతర్జాతీయ సంబంధాల మెరుగుదలకు, సాఫ్ట్‌వేర్ సాంకేతిక పరిజ్ఞానం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, డైరీ, సైన్స్, ఆర్ట్స్, టూరిజం, ఫిలిం రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఉపయోగకరంగా ఉంటుందని వక్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యూజిలాండ్ ప్రతినిధులు క్లాటన్ కింప్టన్, కెవిన్ మెకెన్నా, మార్క్ పావెల్ పాల్గొన్నారు.